<u>పరమాణు నిర్మాణం</u>

1. శూన్యంలో కాంతి వేగం ..........................

2. ఒక సెకను కాలంలో ఒక బిందువు నుండి ప్రయాణించిన తరంగాల సంఖ్యను ......................... అంటారు.

3. ప్లాంక్ స్థిరాంకం విలువ ...........................

4. అతి తక్కువ తరంగ దైర్ఘ్యం గల విద్యుదయస్కాంత తరంగం ................ కిరణాలు.

5. ఒక ఎలక్ట్రాన్ యొక్క ప్రాథమిక శక్తి స్థాయి .................

6. .............. మూలకం యొక్క రేఖా వర్ణపటాన్ని బోర్ నమూనా వివరిస్తుంది.

7. వర్ణపటంలోని రేఖలు కొన్ని ......................... గా విడిపోవడాన్ని బోర్ నమూనా వివరించలేకపోయింది.

8. ఎలక్ట్రాన్ శక్తిని గ్రహించినపుడు అది ............ శక్తి స్థాయికి చేరుతుంది. అపుడు ఎలక్ట్రాన్‌ను ............శక్తి స్థాయిలో ఉందని అంటాము.

9. దీర్ఘ వృత్తాకార కక్ష్యలను ......................... ప్రతిపాదించాడు.

10. $n = 2$ కు $l$ విలువలు ..............................

11. సోమర్‌ఫెల్డ్ ప్రకారం కేంద్రకం యొక్క స్థానం .........................

12. స్థిర కక్ష్యలను .................................... ప్రతిపాదించాడు.

13. క్వాంటం యాంత్రిక పరమాణు నమూనాను .......................... ప్రతిపాదించాడు.

14. పరమాణు కేంద్రకం చుట్టూ ఎలక్ట్రాన్‌లను కనుగొనగలిగే సంభావ్యత అధికంగా ఉన్న ప్రాంతాన్ని ................. అంటారు.

15. $n = 1$ అయినపుడు $l = 0$ తో ..................... కర్పరం ఉంటుంది.

16. $n = 2$ అయినపుడు $l = 0, 1$ లతో .................ఉప కర్పరాలు ఉంటాయి.

17. $M$ కర్పరానికి $n$ విలువ ...........

18. $n = 4$ అయినపుడు $l$ విలువలు .....................

19. ప్రధాన క్వాంటం సంఖ్య కక్ష్య యొక్క ............., ..................... ల గురించి తెలియజేస్తుంది.

20. కోణీయ ద్రవ్యవేగ క్వాంటం సంఖ్య ఉపకర్పరం ....................... గురించి తెలియజేస్తుంది.

21. అయస్కాంత క్వాంటం సంఖ్య పరమాణువులో గల ఆర్బిటాళ్ళ .......................... గురించి తెలియజేస్తుంది.

22. ఎలక్ట్రాన్ యొక్క ప్రవర్తనను (అభిలక్షణాలను) వివరించడానికి ....................... క్వాంటం సంఖ్య ప్రతిపాదించబడింది.

23. ఒక నిర్దిష్ట $l$ విలువకు ఉండే అయస్కాంత క్వాంటం సంఖ్య విలువలు .....................

24. $f$ ఆర్బిటాల్‌లో గరిష్ఠంగా ఉండే ఎలక్ట్రాన్ ల సంఖ్య ...................

25. $d$ ఉప కర్పరంలో ఉండే ఆర్బిటాల్ ల సంఖ్య .................